# పాతనిబంధనను సువార్తలకు కలుపుట

## మొదటి భాగము

## Connecting the Old Testament to the Gospels

## Part-I

### ఉపోద్ఘాతము

గత పాఠముల సంక్షేపములో చెప్పబడినదానికి, సువార్తలలో ఇశ్రాయేలీయులతో యేసు బోధించిన దానికి మధ్య సంబంధము కలుపుట ఈ పాఠము యొక్క గురి. యేసు మోషేవలె దేవుని ప్రవక్తగా ఇశ్రాయేలీయులకు సేవజేసినాడు (అపొ. కార్య. 3:22, 23). నజరేయుడైన యేసు "క్రీస్తు" అవుటవలన, సువార్తలలో దేవుని రాజ్యమును గూర్చి మనము నేర్చుకొనినది, తరువాత కాలములో సంఘము కొరకు వ్రాయబడినది. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయము దాని తరువాత ఉన్న ఆయన బోధలు అపొస్తలుల సువార్త అయినది. ఇప్పుడు యేసుక్రీస్తు, తన రాజ్యములో తన తండ్రి కొరకు సంఘమును కట్టుచున్నాడు (మత్తయి 16:13-19). "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను" కొలొస్స. 1:13, 14 ఆ దేవుని శక్తిని క్రైస్తవ విశ్వాసము వాస్తవము చేయాలి.

### పాఠము

నాలుగు సువార్తలలోని దేవుని కథ లేవీయ యాజకత్వ కాలమునకు చెందినది. క్రీస్తుకు మార్గము సిద్ధపరచుటకు, దేవుడు బాప్తిస్మమిచ్చు యోహానును ఏలీయా ఆత్మలో పంపించినాడు (మత్తయి 11:10-14). సువార్తల కాలములో యేసుక్రీస్తు, రాజుగా, యాజకునిగా అధికారికముగా సేవచేయలేదు. ఆయన భౌతిక ఇశ్రాయేలీ యుల చివరి ప్రవక్తగా మరియు దేవుని రాజ్య బోధకునిగా దేవునికి సేవచేసినాడు (మత్తయి 4:17; అపొ. కార్య. 3:22, 23). యేసు, దేవుని నిత్య ఆత్మీయ రాజ్యమును గూర్చి ప్రకటించినాడు కాని సొలొమోను రాజుగా పరిపాలించిన దేవుని భౌతిక రాజ్య మును గూర్చి ప్రకటించలేదు (1 దిన. 29:23).

ఇశ్రాయేలీయుల కొరకు దేవుని యొద్ద నుండి యేసు తెచ్చిన సందేశమును ఈ పుస్తకములోని గత పాఠములన్నింటికి కలుపవచ్చును (యోహాను 7:16-19). తన పునరుత్థానము తరువాత యేసు ఇలా చెప్పినాడు, "మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను" లూకా 24:44. యేసు మహిమపరచబడనంత వరకు "దేవుని ఇశ్రాయేలు" సంఘమునకు పరిశుద్ధాత్మ సహవాసపు కృప అనుగ్రహించబడలేదు (యోహాను 7:37- 39; గలతీ. 6:16). అయినప్పటికి, నజరేయుడైన యేసు తన తండ్రియైన దేవుని నుండి, పరిశుద్ధాత్మనుండి పూర్తి సహకారమును పొందినాడు. యోహాను 3:34; 5:16- 23 చూడండి.

పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడిన నలుగురు గ్రంథకర్తల ద్వారా నాలుగు సువార్తలు వ్రాయబడినవి (యోహాను 16:12, 13). క్రమమయిన పద్ధతిలో వారి కథలను వృద్ధిచేయుటకు ఈ గ్రంథకర్తలు వ్యక్తిగత వృత్తాంతములను ఎన్నుకొనినారు. వారు ఉత్పత్తి చేసిన దైవ సాహిత్యము కథ రూపములో సమర్పింపబడుటవలన, గత పాఠములో పరిచయము చేసిన వృత్తాంతములను చదువుట కొరకు, బైబిలు విద్యార్థులు "మూడంచెల" సూత్రమును అనుసరిస్తారు. అయినప్పటికి, నాలుగు సువార్తలలోని కథలను, బోధలను చదువుటకు మరొక సూత్రమును మనము అను సరింప కోరుకొనవలెను. యేసుక్రీస్తుతో దేవుడు ఏమి చేయుచున్నాడు మరియు ఆయన మనలను ఎందుకు సృజించినాడను దానితో ఇదేమి చేస్తుందని ఆలోచి స్తుండగా, సువార్తల కొరకు రెండు సందర్భములను మన మనస్సునందుంచుకొంటాము: యేసు పరలోకమునకు వెళ్ళిన తరువాత నలుగురు రచయితలు వారి ప్రతులను వ్రాసినారు. వారి రచనలలో కొన్నిటి కాలము అపొస్తలుల కార్యములలో కార్యక్రమములు ప్రారంభమయిన తరువాత ఇరవై సంవత్సరములు పైబడిన తరువాత అయిఉండ వచ్చును. వ్రాయబడిన సువార్తలు, కొన్ని క్రొత్త నిబంధన పత్రికలతో అదే కాల సందర్భ ములో చదువవచ్చును.

కాబట్టి, యేసు క్రీస్తు దేవుని రాజ్యమును గూర్చి బోధించి, ప్రకటించుచుండగా, ఆయన వాస్తవముగా ఇశ్రాయేలీయుల మధ్య జీవిస్తున్న సందర్భములో, మొదట మనము సువార్తలను చదువవలసిన అవసరమున్నది. గత పాఠములలోని అంశములకు ఆయన నిరంతర సంబంధమును కలిపియున్నాడు. అయినప్పటికి, క్రైస్తవుల కొరకు కూడ ఆయన బోధించిన సంగతి మనము మరచిపోగూడదు. ఆయన ప్రపంచ నిరీక్షణ అయిన క్రీస్తు; ఆయన ప్రవక్త కంటె గొప్పవాడు. కాబట్టి, రెండు ఆలోచనలు మనమనస్సు నందుంచుకొని మనము సువార్తలు చదువుతాము: ఒకటి యేసు మౌఖికముగా యూదు లకు బోధిస్తున్న వాస్తవ చారిత్రక ఏర్పాటులో చదువుతాము. రెండు, అదే సమయ ములో, సంఘముల ప్రయోజనము కొరకు మత్తయి, మార్కు, లూకా, యోహానులు వ్రాసిన దాని సందర్భములో మనము సువార్తలు చదువుతాము. యేసు భూమిపై నివసించిన సమయములో ఇశ్రాయేలీయుల మధ్య యూదులు జీవిస్తున్న విషయము నుండి సువార్తలు చదువబడవలెను. మనము నాలుగు సువార్తలు చదువుచుండగా, మొదటి శతాబ్దములో యేసు బోధల యొక్క అర్థమును వ్యాఖ్యానించుట కొరకు, క్రీస్తునందు దేవుని సంఘములో క్రైస్తవులు మానసికముగా మన స్థానము సిద్ధపరచు కొనవలెను.

యేసు దేవుని రాజ్యమును బోధించినాడు (లూకా 4:43). బైబిలు కథలోని ఒక భాగమును మనము "ఇప్పుడు ఇక్కడ"కు తీసికొనిరాలేము, కాని "పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సుపొందుడి" మత్తయి 4:17 అని యేసు యూదు లకు ప్రకటించినట్లుగా దేవుని ఆత్మీయ రాజ్యమును మనము తీసికొనిరావచ్చును. దేవుని రాజ్యమునకు వేరుగా మనము దేవుని గూర్చి ఆలోచించలేకపోవుట వలన; మనుష్యుల దగ్గరకు యేసు రాజ్యమును తీసికొని రాకముందే, దేవునిరాజ్యము ఉనికి కలిగియున్నదని మనమర్థము చేసికొనియున్నాము (2 తిమోతి 6:13-16). దేవుడు మనతో మాట్లాడు సందర్భములోని చారిత్రక వివరములన్ని మనకు తెలియదు. మనము ఏమి విని అర్థము చేసికొనవలెనని ఆయన కోరుచున్నాడో, దానిని మనము వినుట కొరకు ఆయన తగినంత చరిత్రను మన కొరకు పొందుపరచినాడు, అయితే మనము లేఖనములలో చేర్చబడని చారిత్రక సమాచారమును చదువుట ద్వారా బైబిలులో కొన్ని కథలను గూర్చి వెలిగింపబడవచ్చును. ఈ బయటి సమాచారము కొంతవరకు సహాయకరముగా ఉన్నప్పటికి, దేవుని రాజ్యమును మరియు మానవులను సృజించుట కొరకైన ఆయన ఉద్దేశమును అర్థము చేసికొనుటకు క్రైస్తవులకు అది అంత అవసరము కాదు. మనమర్థము చేసికొనలేని విధానములో దేవుడు తన పిల్లలతో మాట్లాడుతాడని, ఏదైనా లేక ఎవరైనా మనలను ఒప్పింపజేయుటకు అనుమతింప కూడదు.

ప్రజల వ్యక్తిగత బైబిలు పఠనమును ప్రక్కదారి పట్టించుటకు లేక అడ్డగించుటకు, సాతానుడు యాజకులు, పండితులు అను ఆలోచనను ఉపయోగించినాడు. అనేక మంది విద్యావంతులైన క్రైస్తవులు వారి కొరకు వారు లేఖనములను చదువుటకు భయపడుతున్నట్లు కనిపిస్తుంది. యేసుక్రీస్తుకు శిష్యులుగా ఉండకోరుకొను క్రైస్తవులు, ఈ "యాజకపెట్టె" చెరను బద్ధలుకొట్టి బయటపడవలెను. పాశ్చాత్య సమాజములలో యేసుక్రీస్తు బోధలకు ఏమి సంభవించినదో, కొద్దిపాటి పరిశీలన మనకు వివరిస్తుంది: "యేసుక్రీస్తుకు శిష్యులుగా ఉండగోరువారు, మన కొరకు మనము ఆయన బోధలను చదువుట నేర్చుకొనవలసి యున్నది." లూకా 11:28 చూడండి. "జ్ఞాని యేమయ్యెను? శాస్త్రి యేమయ్యెను? ఈ లోకపు తర్కవాది యేమయ్యెను? ఈ లోక జ్ఞానమును దేవుడు వెఱ్ఱితనముగా చేసియున్నాడు గదా?" 1 కొరింథీ. 1:20 అని పౌలు అడిగినట్లు, 21వ వచనములో మానవ జ్ఞానము చేత దేవుని ఎరుగలేమని మనమర్థము చేసికొని యున్నాము.

దేవుని, యేసు క్రీస్తును ఎరుగుట నిత్యజీవమునకు ఒక నిర్వచనము (మత్తయి 7:23; యోహాను 17:3). క్రైస్తవులు కేవలం దేవుని గూర్చి ఎరుగుటకు చూడకూడదు, ఆయనను తెలిసికొన కోరుకొనవలెను. వెంటనే మనము ఒక వ్యక్తిగా దేవుని తెలిసి కొనవచ్చును; ఎందుకంటే, తండ్రిని చూపించుటకు ఆయన తన కుమారుని పంపించి నాడు. సువార్తలలో, యేసు ప్రజలతో మమేకమవుట చూచుట ద్వారా, ఆయనపై మన "దృష్టి" నిలుపకూడదు. ఉదాహరణకు, లూకా 7:9 మరియు 11-13 వచనములలో యేసును మనమొక వ్యక్తిగా చూడవచ్చును. శతాధిపతిలో విశ్వాసమును చూచినప్పుడు ఆయన ఉద్రేకపడిపోయినాడు. చనిపోయిన విధవరాలి కుమారుని పట్ల యేసు హృదయము ద్రవించినది. నేడు రాజుగా, యాజకునిగా మనకు సేవచేస్తున్న యేసుక్రీస్తు అదే వ్యక్తియైయున్నాడు. ఆయన ఇప్పుడు ప్రజలలో విశ్వాసమునో, దుఃఖమునో చూచినప్పుడు, యేసు ఇంకా అనేక ఉద్రేకాలు కలిగి ఉన్నాడు. ఇది మన విశ్వాసము. ఈ విధముగా మనము యేసును ప్రేమిస్తాము. సిలువ కృప ద్వారా క్రైస్తవులు, తండ్రియైన దేవునితో, యేసుక్రీస్తుతో, పరిశుద్ధాత్మతో మన సహవాసం ద్వారా "నిమిష నిమిషం" నిరంతర సహవాసము కలిగియున్నాము (యోహాను 14:6, 7; హెబ్రీ 1:1-3; 2 కొరింథీ. 13:14; 1 యోహాను 3:23, 24).

ఈ పాఠము యొక్క మిగిలిన భాగములో, సువార్తలకు సంబంధము కలుపు గతపాఠములను పునర్విమర్శ చేయుట సహాయకరముగా ఉండవచ్చును. ఈ సంబం ధము కలుపుట, మీ ఆలోచన కొరకు సూచించబడినది. పాత నిబంధనని పిలువబడు దాని నుండి క్రొత్త నిబంధనకు, మన బైబిలు అధ్యయనములో వరుస కదలికలకు ఇది ఒక అభ్యాసము. "పాత, క్రొత్త నిబంధనలు" అను ఈ పదములు మనుష్యుల చేత జతచేయబడినవి; హెబ్రీ గ్రంథకర్త యొక్క పాత, క్రొత్త నిబంధనల ఉద్దేశమునకు అవి తగినట్లుగా లేవు (హెబ్రీ 8:7-13). మలాకీకి, మత్తయికి మధ్య నాలుగువందల సంవత్సరముల కంటె ఎక్కువ కాలము అయినప్పటికి, దేవుని కథ కొనసాగుతున్న కథ. దేవుడు మనలను ఎందుకు ఎలా సృజించినాడు మరియు ఏదెను తోటలో తప్పేమి జరిగినదను వాటిని గూర్చి ఇది దేవుని కథ.

నాలుగు సువార్తలలోని సమాచార సంపుటలను బట్టి, ఈ అంశములో రెండు పాఠముల యొక్క మొదటి భాగములో యోహాను సువార్త ఆలోచింపబడుతుంది. గత పాఠముల అంశములకు మత్తయి, మార్కు, లూకా సువార్తలు ఎలా కలుపబడ తాయో అర్థము చేసికొనుటకు, వాటిని కూడా పరిశీలన చేద్దాము. ఈ ప్రతులలోని సమాచారము ఒకే విధముగా ఉండుటవలన, మత్తయి, మార్కు, లూకా సువార్తలు తరచుగా ఒకే రకమైన (Synaptic) సువార్తలుగా పిలువబడుతున్నాయి.

"విశ్వాస ద్వారము" అని పేరు పెట్టబడిన ఈ పుస్తకములో ఒకటినుండి మూడు పాఠములకు యోహాను ముందుమాట ఎలా కలుపబడినదో దయచేసి గమనించండి.

1:12. "దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను."

1:17. "కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను."

మనము నేర్చుకొను సత్యము:

ప్రజలందరు దేవుని కుమారులుగా ఉండుటకు సృష్టింపబడినారు. దేవుడు లోకమును సృజింపక ముందు ఇది ఆయన మనస్సులో ఉన్నది. యేసు సంపూర్ణ కృప, సత్యమైయున్నాడు. సృష్టిలో దేవుని ఉద్దేశము మరియు క్రీస్తు ద్వారా నెరవేర్చ బడుటకు ఆయన ఉద్దేశమునకు దేవుడు జతచేసిన కృపకు మధ్య వ్యత్యాసమును గూర్చి మనము అవగాహన కలిగియుండవలెను (2 తిమోతి 1:9). ఆదాము యొక్క "ప్రకృతి వంశావళి" ద్వారా ప్రజలందరు భౌతికముగా పుడుతున్నారు (1:13). దేవుని నిబంధన మీరినప్పుడు ఆదాము ఏమి పొందాడో దానిని మనము కలిగియున్నాము. ప్రజలందరు "మంచి చెడులు యెరుగు," "అంతర్గతమైన" శక్తికలిగి ఉన్నారు. ఈ శక్తిని సరైనవిధానములో ఉపయోగించుట కొరకు బాధ్యత వహించుదశకు ప్రజలు పరిపక్వత చెందినప్పుడు, మనకు కృప అవసరము.

దేవుని కుమారులకు యేసు జీవపు వెలుగైయున్నాడు, కాబట్టి, మన ఆత్మలు యేసువలె సహజముగా అభివృద్ధి చెందుటకు ఎలా రూపింపబడినవో దానిని గూర్చి యేసు జీవితము, బోధలు విశ్వాసులకు వెలుగైయున్నవి (1:4). **జీవాత్మల ఆత్మను** గూర్చి ఆయన జీవితము సత్యమైయున్నది. ఆయన వెలుగిచ్చు వాక్యమైయున్నాడు. వారి జీవనియమముగా యేసుక్రీస్తును ఎరుగనటువంటి ప్రజలు ఆత్మీయముగా మరణించియున్నారు. ఈ విధమైనటువంటి నియమము/ చట్టము మన ఎదుగుదల యొక్క అవగాహనను వివరిస్తుంది. అది శిక్షించదు లేక నేరము మోపదు. క్రీస్తు ద్వారా దేవుని కుమారుడుగా కృప మరియు జీవమునందలి వారి విశ్వాసము ద్వారా, ఆత్మీయముగా మరణించిన ప్రజలు మరణమునుండి జీవములోనికి దాటవచ్చును. యేసు, అభివృద్ధి చెందుటకు ప్రజలు ఎలా రూపింపబడినారో వివరించు "వాక్యమై యున్నాడు," ఆయన దేవునితో ఉన్నాడు. అయితే "ఆ వాక్యము శరీరధారియై, కృపా సత్యసంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" 1:14. మానవుల ఆత్మ యొక్క జీవమునకు ఆయన బోధకుడైయున్నాడు. యేసు తెలిపిన జీవము నిత్యజీవమై యున్నది. దేవుడు ఆత్మ గనుక ఆత్మజీవము నిత్యమైనది. మన ఆత్మలు దేవుని దగ్గర నుండి వచ్చినవి; దేవుని కుమారుని జీవమును గూర్చిన సత్యమును మనము ఎరుగునట్లు యేసు మానవులకు "ఆయనను బయలుపరచెను" 1:18. ఈ సత్యము నమ్మిన వారందరికి, "దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" 1:12.

విశ్వాసులవ్వాలని కోరుకొను అవిశ్వాసులందరికి ఈ కృప ఉంటుంది. హృదయ ములో విశ్వాసము, మారుమనస్సుగల విశ్వాసులు "దేవుని చేత పుట్టినవారు." దీని అక్షరార్థము, దేవుని దగ్గర నుండి వచ్చిన మన "ఆత్మ," దేవుని చేత తిరిగి జన్మించినది. చంటి బిడ్డలు, చిన్న పిల్లలు ఇప్పుడు దేవునితో సహవాసము కలిగి ఉన్నారు మరియు వారి మనస్సాక్షులు అపరాధముతో అభివృద్ధి చెందే అంతవరకు వారు దేవునితో సహవాసం కలిగి ఉంటారు. అపరాధముగల మనస్సాక్షులతో ఉన్న పరిపక్వత చెందిన ప్రజలు తిరిగి జన్మించవచ్చును. ఒకటి, రెండు పాఠములకు యోహాను మనలను కలిపియున్నాడు. యేసుక్రీస్తు కృప ద్వారా మన "ఆత్మ" "నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించ"వచ్చును (3:5, 6). తిరిగి జన్మించని పరిపక్వత చెందిన వ్యక్తి మరల దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు. పిల్లలు ఇప్పుడు దేవుని రాజ్యములో ఉన్నారు (మత్తయి 18:1-4). దేవుని రాజ్యమును పునర్వీక్షించుటకు దయచేసి ఈ పుస్తకమునందలి "ముందుమాట"ను చూడండి. భూమిమీద ఆయన "కుమారులు కుమార్తెలు" 2 కొరింథీ. 6:16-18 గా ఉండగా మన కొరకు దేవుని వాక్యపు అర్థమును గ్రహించునట్లు, దేవుని రాజ్యము, క్రీస్తు రాజ్యము మరియు "క్రీస్తునందు" దేవుని సంఘము యొక్క దృఢమైన "విశ్వాస దృష్టి" క్రైస్తవులకు అవసరమైయున్నది.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితియ కుమారుని...అనుగ్రహించెను" యోహాను 3:16. లోకములో ప్రజలందరిని దేవుడెందుకు ప్రేమిస్తున్నాడో క్రైస్తవులకు తెలుసు. తన అద్వితియ కుమారుడు, అతి క్రూరమైన మరణము అనగా మ్రానుపై రోమీయులు విధించు సిలువ మరణమును అనుభవిం చకముందే దేవుడు మానవులపై గొప్ప పెట్టుబడి పెట్టినాడు. ప్రజలందరి ఆత్మలు దేవుని దగ్గర నుండి వచ్చినవి మరియు అవి దేవుని పోలికలో ఉన్నవి; కాబట్టి, యేసు "మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడి యుండలేదా?" యోహాను 10:34 అని చెప్పే అంతవరకు వెళ్ళినాడు. కీర్తన 82:6, 7 చూడండి. మన "ఆత్మ"ల ఉపరితలముపై మన గుర్తింపు యొక్క జాడలుగా, సహజమైన "దేవుని పోలికను" అనుమతించుటకు క్రైస్తవులు కష్టపడుచున్నారు. పాపులైన ప్రజలు నిత్య జీవముతో తన పిల్లలు కావలెనని దేవుడు కోరుకొనుట వలన యేసు తన భౌతిక జీవితమును అర్పించినాడు (యోహాను 10:10, 11). మూడు, నాలుగుపాఠములలో తెలియ జేయబడిన మానవుల సమస్యలకు క్రీస్తు ద్వారా దేవుని కృప ఎలా చివరి పరిష్కారమైనదో యోహాను తెలియజేసినాడు.

ప్రధాన యాజకుడైన కయప "యేసు ఆ జనము కొరకును, ఆ జనము కొరకు మాత్రమేకాక చెదిరిపోయిన దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చుటకును, చావనై యున్నాడని ప్రవచించెను" యోహాను 11:52. ఆ విధముగా యేసు మరణము సంభ వించెను. ఐగుప్తునుండి మోషే నడిపించిన తన ప్రజల కొరకు ఒక ప్రత్యేక పరిసరమును అందించుటకు దేవుడు ఒక దేశముగా అభివృద్ధి పరచిన ఇశ్రాయేలీయులను కయప సూచించెను. ఆరు నుండి పది పాఠములలో తెలిపిన అంశములను గూర్చి తన చదువరులకు తెలుసని యోహాను నమ్మినాడు. ఈ పుస్తకములో ఈ అంశములు చేరియుండుటకు కారణము సాధారణ బైబిలు వ్యాఖ్యాన సూత్రములే. బైబిలు

ప్రతులు చదువువాడు గ్రహీతలకు ఏమి తెలుసని గ్రంథకర్త అనుకున్నాడో దానిని ఎరిగియుండవలెను; లేనిచో అతడు/ఆమె ఆ ప్రతిని అర్థమయ్యే విధముగా చదువలేరు. సువార్తలు, అపొస్తలుల కార్యములలో ఆయన కథలో దేవుని కదలికలను అర్థము చేసికొనుటకు మరియు పాత నిబంధన చదువుట కొరకు, క్రైస్తవులు పాత నిబంధనలోని దేవుని కదలికలను జాగ్రత్తగా అనుసరించవలసియున్నది. మనము అర్థము చేసికొనని దానిలో విశ్వాసము కలిగి ఉండలేము.

దేవుని రాజ్యమును చూచుటకు మనము తిరిగి జన్మించవలసి యున్నప్పటికి, ప్రతి క్రైస్తవుని అతని/ఆమె వ్యక్తిత్వము మరియు శీలముపై దేవుని జీవనియమములు ముద్రింపబడియుండవలెను. క్రైస్తవులు దేవుని జీవమును మనలో కలిగియుండ వలెను ఎందుకంటె అది ఆయన రాజ్యపు సంస్కృతి. "వారి మనస్సులో నా ధర్మ విధులను ఉంచెదను వారి హృదయముల మీద వాటిని వ్రాయుదును" హెబ్రీ. 8:10 అనునది క్రొత్త నిబంధన యొక్క భాష. మనస్సులో "ఉంచుకొను అభ్యాసము," జీవముగా, నిత్యజీవపు జీవముగా, దేవుని సహవాసములోని జీవముగా, యేసుక్రీస్తును చదువుట ద్వారా ఆ జీవము మనకు సంభవిస్తుంది. దేవుడు మరణమని పిలుచు దానిని, లోకములోని ప్రజలు జీవమని పిలుస్తున్నారు (యోహాను 5:21; 6:53, 63; 8:23, 24). యేసు జీవితము, బోధలు, నూతన నిబంధన చట్టములుగా అర్థము చేసి కొనుటకు "ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను" అని మనమర్థము చేసికొనినాము. యేసు తెలియజేసిన నీతికి విరుద్ధమైన ప్రజల ప్రవర్తన పాపము (1 యోహాను 3:4).

ఒక వృద్ధుడు ఎలా తిరిగి జన్మించగలడను వేదాంతముతో యేసు నీకొదేమును ఆశ్చర్యపరచిన తరువాత యోహాను వ్రాసిన వారి సంభాషణ యోహాను 3:9-21లో ఉన్నది. యేసు ఈ భాగములోని తన పాఠమును, ఇశ్రాయేలీయుల పాము కాటుకు విరుగుడును గూర్చిన కథతో కలిపినాడు (సంఖ్యా. 21:4-9). "అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, ఆలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్య కుమారుడు ఎత్తబడవలెను" యోహాను 3:14, 15. యేసు దేవుని ప్రేమను, కృపను గూర్చి బోధించుట కొనసాగించినాడు; అయితే, మనము 19వ వచనములో "ఆ తీర్పు ఇదే, వెలుగు లోకములోనికి వచ్చెను" అని చూచినట్లుగా "యేసునందు విశ్వాసముంచుట" వేరే అర్థమునిస్తుంది. దేవుడు "కృపాసత్యసంపూర్ణుడైన" 1:14 తన కుమారుని ఎందుకు పంపించినాడను దానితో యేసు, సత్యమును, వెలుగును, కలిపినాడు. దేవుడు మోషే ద్వారా ధర్మశాస్త్రమును, యేసు క్రీస్తు ద్వారా కృపను సత్యమును ఇచ్చినాడు (1:17). దేవుని సత్యమును యేసు బయలుపరచినాడు. భూమిమీద ఉండగా యేసుక్రీస్తు దీనినే తెలియజేసినాడు (14:6, 7, 23, 27; 17:20-26). క్రైస్తవులు దేవుని కుమారులుగా అభివృద్ధిచెందుచుండగా, సిలువపై తన్నుతాను బలిగా అర్పించుకొనుట, "దేవునితో సమాధానపు" కృపను, ఇచ్చినది (రోమా 4:25-5:1).

పరలోకములో నా తండ్రి చిత్తము నెరవేరినట్లు భూమిమీద నెరవేర్చబడవలెనను దానిని గూర్చి యేసు మరల మరల ప్రకటించిన అనేక సంభాషణలను యోహాను వ్రాసియుంచినాడు (4:34; 5:19, 30, 36; 7:16, 28; 8:14-18, 25-29, 47; 10:25-30; 12:44-50; 14:7, 23, 31; 15:8; 16:27, 28; 17:4-7). దేవుని కథ తండ్రియైన దేవుని గూర్చినది మరియు ఆయన తన పిల్లలుగా ఉండుటకు సృజింప బడిన ప్రజలను గూర్చినది. దేవుని కుమారులుగా అభివృద్ధి చెందుటకు సృజింపబడిన ప్రజలను గూర్చినది. దేవుని కుమారులుగా అభివృద్ధి చెందుటకు మనుష్యులు ఎలా సృజింపబడి నారననదే జీవితము. దేవుడు కోరుకొనిన జీవఫలము ఇదే; కాబట్టి, ఈ ఫలముగా ఉండుటకు ఆయన ప్రజలందరిని సృష్టించినాడు. దేవుని కుమారుని కన్న వేరే ఏదో ఫలించుటకు ఆయన మనలను సృజింపలేదు. ఈ సందర్భములో, మనలను గూర్చిన సత్యమును గూర్చి తిరిగి జన్మించిన ప్రజలను యేసు వెలిగించు చున్నాడు.

దేవుడు యేసును పంపుటకు ప్రధానకారణము, మూడు దశాబ్దముల కన్నా ఎక్కువ కాలము యూదుల మధ్య జీవించి సిలువపై బలియగుట అని మత ప్రజలు నమ్మినప్పుడు సాతాను సంతోషిస్తాడు. యేసు ఒక రోజులో కొంత భాగము సిలువపై మరియు మూడు రోజులలో కొంత భాగము సమాధిలో గడిపినాడు. తన జీవితమును (సూకే, ఆదామునందలి జీవితము) స్వేచ్ఛగా ఇచ్చుట ద్వారా దేవుని చిత్తమునకు ఆయన విధేయత, "మరణములో నుండి జీవములోనికి దాటుట"కు (జోయే, క్రీస్తు నందలి జీవితము) క్రైస్తవులను అనుమతించు కృప అయినది (యోహాను 5:24; 10:18). జీవమనగా నేమిటో ఇశ్రాయేలీయులకు బోధించి చూపించుటకు యేసు భూమిమీద జీవించిన మిగిలిన సమయమును ఉపయోగించినాడు. దేవుని పిల్లలకు ఆయన జీవనియమమైయున్నాడు. యేసు రక్తమునందలి నూతన నిబంధనకు, యేసు బోధను యోహాను ఎలా కలిపినాడో చూచుటకు క్రిందివ్వబడిన లేఖనములు మనకు సహాయపడవచ్చును (లూకా 22:20; యోహాను 19:34, 35; 1 యోహాను 5:6-9). యేసు జీవమైయున్నాడు. ఆయన జీవము ఆయన రాజ్యపు జీవమైయున్నది మరియు రాజ్యము క్రైస్తవులనందున్నది.

4:14. "నేనిచ్చు నీళ్ళు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు; నేను వానికిచ్చు నీళ్ళు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండును." క్రైస్తవులలో పరిశుద్ధాత్ముడు నివసించుటకు రానంతవరకు ఇది సంభవింపదు. యేసు రక్తము క్రైస్తవులకు అపరాధముల నుండి స్వేచ్ఛను ఇస్తుంది. గనుక ఆయన మనలో నివసించగలడు. యోహాను 7:37-39; హెబ్రీ. 9:4-14 చూడండి.

4:25. "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యము తోను ఆరాధింపవలెననెను."

6:35. "జీవాహారమును నేనే; నా యొద్దకు వచ్చువాడు ఏ మాత్రమును ఆకలిగొనడు, నా యందు విశ్వాసముంచువాడు ఎప్పుడును దప్పిగొనడు."

6:63. "ఆత్మయే జీవింపజేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి."

8:51. "ఒకడు నా మాట గైకొనినయెడల వాడెన్నడును మరణము పొందడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." యోహాను 11:25 చూడండి.

9:39. "చూడనివారు చూడవలెను, చూచువారు గ్రుడ్డివారు కావలెను, అను తీర్పు నిమిత్తము నేనీలోకమునకు వచ్చితినని చెప్పెను."

12:36. "మీరు వెలుగు సంబంధులగునట్లు మీరు వెలుగుండగనే వెలుగునందు విశ్వాసముంచుడని వారితో చెప్పెను."

12:50. "మరియు ఆయన ఆజ్ఞ నిత్యజీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పినప్రకారము చెప్పుచున్నాననెను." యోహాను 14:31 చూడండి.

14:6. "నేనే మార్గమును, సత్యమును, జీవమును." "దేవుని రాజ్యము" అని పేరు పెట్టబడిన నా పుస్తకము, నాలుగవ భాగము, జీవనియమము అను పంన్రెడవ పాఠమును చూడుము.

సినాప్టిక్ గ్రంథకర్తలకు సంబంధించి యేసుక్రీస్తు కథ వేరైనదని అపొస్తలుడైన యోహాను చెప్పజూస్తున్నాడు. క్రైస్తవులు నాలుగు సువార్తలను చదివి, లోకమునకు మరియు సంఘములోని దేవుని ప్రజలకు బోధించుటకు, వాటిని ఒకే సువార్తగా ఐక్యపరచి రూపొందించుదురు. మొదట యోహాను సువార్త ఉపయోగించుటకు ఒక కారణము, దేవుని రాజ్యములో "వెలుగు కుమారుల కొరకు జీవపు వెలుగుగా" ఆయనను గూర్చి అతను నొక్కిచెప్పుట. వెలుగు, జీవము అను మాటలు, ఈ పుస్తకము లోని మూడు పాఠములను అర్థము చేసికొనిన ప్రజలకు వాస్తవమైన అర్థమునిస్తాయి. ఇతరులకు అవి మతసంబంధమైన ఆనందమును కలిగించు మాటలు మాత్రమే అవవచ్చును. మనకు కృప ఎందుకో దేవుని పిల్లలకు తెలుసు. లోకములో ఉన్న పరిపక్వతచెందిన ప్రజలందరు, దేవుని పిల్లలు కాగోరినట్లయితే, వారెలా తిరిగి జన్మించ గలరనునది దేవుని కృప. అజ్ఞానమో లేక మరే ఇతర కారణములవలనో, అనేకమంది మత సంబంధమైన ప్రజలు "కృపచేత రక్షింపబడినాము" అని నమ్ముటకు నడిపింపబడి నారు. అనగా, యేసు వచ్చినప్పుడు, తీర్పు దినమునకు, వారి భౌతికమరణము కొరకు సిద్ధపడియున్నారు. వారు తరచుగా మా పాపములన్ని క్షమించమని దేవుని అడుగుతారు. కనీసం బహిరంగముగా కాకపోయినా తరచుగా వారొప్పుకొనిన ఈ పాపములు దేవుడు వారిని క్షమించినట్లు విశ్వసిస్తున్నట్లు వారు కనిపిస్తారు. ఇది యాంత్రికంగా కనిపిస్తుంది. దేవుడు క్రీస్తు ద్వారా "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు" కృపను ఎల్లప్పుడు అనుగ్రహిస్తున్నాడు (1 యోహాను 1:5-10). ఈ బోధలు "క్రీస్తునందు" విశ్వాసులైన క్రైస్తవులకు రోజుకు 24 గంటలు, వారమునకు 7 రోజులు పనిజేస్తాయి.

అయితే, "కృప ద్వారా రక్షింపబడ్డాము" అను బేనరు, తమ మందను కాపాడు కొనుటకు కొంతమంది బోధకులు, ఉపదేశకులు ద్వారా ఉపయోగించబడు చున్నది. వారు డబ్బు కొరకు, గొప్ప కొరకు లేక వారు బంధింపబడిన "జీవితపు పెట్టె"ని బట్టి బోధింపవచ్చును (2 కొరింథీ. 2:17; ఫిలిప్పీ. 1:15). ఏమైనప్పటికి, "కృప ద్వారా రక్షింప బడ్డాము" అనే పెట్టిలో ఆసక్తి కలిగిన అనేకమంది విశ్వాసులు ఉండి ఉండవచ్చును. ఇప్పటికి ఇది మంచి పెట్టే, అయితే తీర్పు దినమున కృప చూపించబడుతుంది అని వారు నమ్మినట్లయితే, వారికి భయంకరమైన మేలుకొలుపు ఉంటుంది. మన తీర్పు దినమును సూచించు తేఖనములు మన క్రియలను గూర్చి ఎక్కువగా మాట్లాడుచున్నవి గాని కృపను గూర్చి ఏమి మాట్లాడుట లేదు. యోహాను సువార్త అధ్యయనము వారి "జీవితపెట్టి" తెరచుటకు సహాయపడుతుంది. దేవుడు లోకమును సృజింపక ముందు ఆయన మనస్సులో ఏమున్నది మరియు పాత నిబంధనలో ఆయన కథనందేమున్నది అను సందర్భములో యోహాను పత్రిక చదువబడవలెను. "కృప ద్వారా రక్షింపబడ్డాము" అని ముందుగా ఊహించుకొనిన దానినిబట్టి, ఆ సందర్భములో బైబిలు చదువుట కొనసాగించవలెనని నిర్ణయించుకొనినవారు, యోహాను సువార్త నుండి మరొక లేఖన మును తీవ్రముగా ఆలోచించవలసిన అవసరమున్నది. అది "ఆదాము మనలో ఒకని వంటి వాడాయెను" అను మూడవ పాఠమునకు మరియు తీర్పు దినమునకు కలుప బడినది.

*దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు* *యోహాను 5:28, 29*

పాతనిబంధనలో దేవుని కథతో, యోహాను మరియు ఇతర రచయితలు వ్రాసిన సంబంధములన్నిటిపై వ్యాఖ్యానించుట ఈ పాఠము యొక్క గురి కాదు: దేవుని కథను "ఒక సమభావమైన ఎడతెగని కథ"గా చదువుట కొరకు ఈ సంబంధములను మనస్సునందుంచు కొనునట్లు క్రైస్తవులను ప్రోత్సహించుట దీని గురి. ఆయన కథలోని వివిధ భాగములను సరిగా చదువుట కొరకు ఆదికాండము నుండి ప్రకటన గ్రంథం వరకు ఉన్న దేవుని కథను క్రైస్తవులు

ఎరిగియుండవలసిన అవసరం ఉన్నది. మానవుల కొరకైన ఆయన ఉద్దేశమును సాధించుట కొరకు దేవుడు ఏమి చేస్తున్నాడో ఆ జాడను బట్టి మనము వెంబడించవలసి యున్నది. దేవుడు కథానాయకుడు, సాతాను విరోధి; కథాంశము, ఇప్పుడు మరియు ఎల్లప్పుడు ఆయన రాజ్యములో ప్రతి వ్యక్తి దేవుని పిల్లలుగా ఉండుట. ఈ పాఠములో, పైనచెప్పిన లేఖనములలో, దేవుడు మనలను ఎందుకు ఎలా సృజించినాడను దానికి యోహాను మనలను స్పష్టముగా కలిపినాడు. దేవుని రాజ్యములో ఆయనతో జీవించుటకు, "మంచి చెడులు ఎరుగు" సామర్థ్య ముతో ఉన్న పరిపక్వత చెందిన ప్రజలు ఎలా "నీటిమూలముగాను ఆత్మమూలము గాను జన్మించ"వలెనో యోహాను చూపించినాడు.

"తిరిగి జన్మించిన" క్రైస్తవులను లోకమునుండి ప్రత్యేకపరచుట కొరకు యేసు ద్వారా దేవుడు అందించబోవు నూతన ఏర్పాటు యొక్క "భవిష్యద్ దృశ్యమును" యేసు యూదులకు చూపించినాడు. యోహాను 10:1-18; 15:1-17 చూడండి. నూతన ఏర్పాటు "క్రీస్తునందు" అని పిలువబడుతుంది, (ఎఫెసీ. 1:3; 2:6). యేసు పిలాతుతో, "నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు; నా రాజ్యము ఈ లోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను" యోహాను 18:36. ఆయన ఇలా చెప్పి నప్పుడు ఈ క్రొత్త రాజ్యమును తన మనస్సునందు కలిగియుండి యుండవచ్చును. "క్రీస్తునందు" అనునది ఇప్పుడు లోకముతో ఏకకాలములో ఉనికిలో ఉన్న ఒక క్రొత్త రాజ్యము. "క్రీస్తునందు"లో వలె "నందు" అను మాట యొక్క పూర్తి అర్థమును క్రైస్తవులు స్పష్టముగా అర్థము చేసికొనవలసిన అవసరమున్నది. పౌలు ఎఫెసీయులకు వ్రాసిన తన పత్రికలో మొదటి అధ్యాయములో అనేక సార్లు ఈ మాటను వాడినాడు. ఎఫెసీ. 2:7 మరియు కొలొస్స. 3:3, 4లో "క్రీస్తునందు" ఉండటములోని ఫలితమును చూడండి. ప్రవక్తల నోరు మరియు కలము ద్వారా దేవుడు వాగ్దానము చేసిన మెస్సీయ యొక్క పని ఇది (యోహాను 7:40, 41).

అబ్రాహాముతో దేవుని నిబంధనకు సంబంధించి, "ఈ దొడ్డివి కాని వేరే గొఱ్ఱెలును నాకు కలవు; వాటిని కూడ నేను తోడుకొనిరావలెను, అవి నా స్వరము వినును, అప్పుడు మంద ఒక్కటియు గొఱ్ఱెల కాపరి ఒక్కడును అగును" యోహాను 10:16 అని యేసు ప్రకటించినాడు. ఈ ప్రకటన మనలను ఆరవ పాఠమునకు కలుపుతుంది. అన్యులు కూడ "వాగ్దాన పిల్లలని" మనమర్థము చేసికొనియున్నాము. దేవుని నిబంధనల యందలి అతని విశ్వాసమును బట్టి, యేసు ఏమి చేయబోతున్నాడో అబ్రాహాము చూడగలిగినాడు. అబ్రాహాము పిల్లలమని చెప్పుకొనిన యూదులను యేసు, "మీ తండ్రియైన అబ్రాహాము నా దినము చూతునని మిగుల ఆనందించెను; అది చూచి సంతోషించెను" యోహాను 8:56 అని చివాట్లు పెట్టినాడు. "యేసు తనను నమ్మిన యూదులతో-మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" యోహాను 8:31-59 అని చెప్పినప్పుడు ఈ సంభాషణ ప్రారంభమయినది. యూదులు భౌతిక ఇశ్రాయేలీయుల సాధారణమైన "మెడవంచని" విధానములో స్పందించినారు: "మేము అబ్రాహాము సంతానము, మేము ఎన్నడును ఎవనికిని దాసులమైయుండ లేదు." ఈ ఇశ్రాయేలీయులు తమ తండ్రియైన అపవాది స్వభావమును అభివృద్ధి పరచుకొనినారు గాని అబ్రాహాముది కాదని యేసు చెప్పినాడు (యోహాను 8:42-44).

మోషేలాంటి ప్రవక్తవలె యేసు దేవునికి సేవచేసినాడు. ఆయనను అంగీకరించని యూదులు వాగ్దాన పిల్లలు కారు. "అనగా శరీర సంబంధులైన పిల్లలు దేవుని పిల్లలు కారు గాని వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని యెంచబడుదురు" రోమా 9:8. యోహాను యేసు బోధలను తరచు మోషేకు కలిపినాడు. లేవీయ యాజకత్వపు చట్టమునందు వారి విశ్వాసలేమి మరియు విరుద్ధతను గూర్చి యేసు యూదులను ప్రశ్నించినాడు; "మీరాశ్రయించుచున్న మోషే మీ మీద నేరము మోపును. అతడు నన్ను గూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు. మీరతని లేఖనములను నమ్మని యెడల నా మాటలు ఏలాగు నమ్ముదురనెను" యోహాను 5:45-47. "మోషే మీకు ధర్మశాస్త్రము ఇయ్యలేదా? అయినను మీలో ఎవడును ఆ ధర్మశాస్త్రమును గైకొనడు; మీరెందుకు నన్ను చంపజూచుచున్నారని వారితో చెప్పెను" యోహాను 7:19. 7:21-24; 8:17; 9:29 చూడండి. "వెలిచూపును బట్టి తీర్పుతీర్చక న్యాయమైన తీర్పు తీర్చు" నట్లు ప్రజలకు బోధించుట యేసు ఉద్దేశము (యోహాను 7:24).

పది గోత్రముల వారిని చివరిగా అష్షూరు చెరకు తీసికొనిపోవుటకు అనుమతిం చునట్లు దేవుడు నిర్ణయించుకొనుటకు ప్రధానకారణము వారి విగ్రహారాధన (2 రాజులు 17:7, 8). బబులోనీయుల ద్వారా వారి 70 సంవత్సరముల చెర కాలములో యూదా రాజ్యము కూడా అదే మార్గమును అనుసరించినది (యిర్మీయా 2:11-13). తొమ్మిది, పది పాఠములను చూడండి. తన గొఱ్ఱెలను సరిగా నడిపించుటలో తప్పిపోయిన కాపరులను దేవుడు నిందించినాడు. యెషయా 56:11; యిర్మీయా 50:6; యెహెజ్కేలు 34:2 చూడండి. ప్రపంచమంతట అనేక మత గుంపులలో, యదార్థమైన "కాపరి వర్గపు" నాయకత్వము విడిచిపెట్టబడుట వలన, క్రైస్తవ నాయకత్వముపై యేసు బోధల ద్వారా ఏర్పాటు చేసిన సూత్రములను మనము జాగ్రత్తగా గమనించవలసి యున్నది. యోహాను 10:1-18లో ఈ కాపరి నాయకత్వ మాదిరికి యోహాను తన సువార్తలను కలిపినాడు. దయచేసి సూత్రములను గమనించండి:

1వ. గొఱ్ఱెలు ఎవరికి చెందుతాయో ఆ వ్యక్తి చిత్తానుసారముగా కాపరి గొఱ్ఱెలను సమీపిస్తాడు. 3వ. ఈ వ్యక్తి ద్వారా గొఱ్ఱెలను కాయుటకు కాపరికి అధికారము ఇవ్వబడుతుంది. 2వ. ఇతర నాయకులందరూ దొంగలు దోచుకొనువారు.

3వ. గొఱ్ఱెలలో ప్రతి దానితో కాపరికి వ్యక్తిగత సంబంధము ఉంటుంది. గొఱ్ఱెలు వారి భద్రత కొరకు కాపరిని నమ్ముతాయి. దేవుని రాజ్యమైన ఇశ్రాయేలీయులు ఎందుకు తప్పిపోయినారో అర్థము చేసికొనుట కష్టము కాదు. దేవుడు తానే తన ప్రజలను కాయుటకు కోరుకొనెను కాని వారు ఆయనను తమ రాజుగా తిరస్కరించి నారు. ప్రతి ఇశ్రాయేలీయుని సహజ అవసరతను దేవుడు అర్థము చేసికొనియున్నాడు. వారి పిల్లలలో ప్రతి వారిలో, భద్రత, సాంఘీక అంగీకారము, ఘనత, మహిమ అను అవసరతలను ఆయనే సృష్టించినాడు. మనము పిల్లలతో పనిచేసేటప్పుడు వారి ఈ అవసరతలను మనము తేలికగా గుర్తించవచ్చును. అతని, ఆమె నేర్చుకొను అభ్యాసములలో దేవుడిచ్చిన వారి అవసరతలు వారిని ముందుకు నడిపించు శక్తులు. వారి సహజ అవసరతల కొరకు ఎలా తృప్తిని పొందాలో నేర్చుకొనుటకు ప్రతి బిడ్డ చూస్తాడు. దేవుడు వారిని సృజించిన విధానములోనే తలిదండ్రులు తమ పిల్లతో పనిచేస్తారు.

దేవుడు వారిలో సృజించిన వారి అవసరతల తృప్తి కొరకు గొఱ్ఱెలు లాంటి చిన్న పిల్లలు మంచి కాపరులను నమ్ముతారు. దేవుని ప్రజల యొక్క వాస్తవమైన నాయకులు "కాపరి మనస్సు"తో సేవచేస్తారు. యోహాను 10:7-18లో "గొఱ్ఱెలు పోవు ద్వారమును నేనే" అని యేసు తనకు తాను ప్రకటించుకొనినాడు. లోక రాజ్యము మరియు "క్రీస్తునందు" రాజ్యము అను రెండు రాజ్యములను అర్థము చేసికొనిన క్రైస్తవుల ద్వారా మాత్రమే ఆయన సూచించినది అర్థము చేసికొనబడు తుంది. దానికదే పూర్తి అధ్యయనమైయున్నది; కాబట్టి అది మరొక స్థలములో ఉంచుటకు విడిచిపెట్టబడినది.

15వ. యేసుకు దేవుడు, దేవునికి యేసు తెలియును మరియు మనిషిలో ఏమున్నదో వారిరువురికి తెలియును (యోహాను 2:25). కాబట్టి, కాపరిమనస్సుతో దేవుని ప్రజలకు సేవచేయుటకు యేసు అర్హుడైనాడు. ఇశ్రాయేలీయులకు అందించ వలెనని దేవుడు కోరుకొనిన యోగ్యమైన నాయకత్వమును యేసు సంఘమునకు అందిస్తున్నాడు. సూత్రము సామాన్యమైనది; "నీవు ప్రజల సహజ అవసరతలను సరిగా అర్థము చేసికొనక పోయినట్లయితే, నీవు మంచి కాపరివి కాలేవు." అయితే యేసు నాయకత్వము అంతకంటె ఎక్కువైనది.

11, 17, 18వ. దేవుడు తన ప్రజల కొరకు చేయని ఒక విషయమును, మనుష్య కుమారుడైన యేసుక్రీస్తు చేసినాడు. యేసు వారి పాపముల కొరకు మరణించ గలడు, మరణించినాడు. యేసు ప్రధాన కాపరి (1 పేతురు 5:4). విచారముగా, ఒక గుంపు ప్రజలకు తమ్మును తాము బోధకులుగా ఏర్పాటు చేసికొనిన అనేకమంది బోధకులు, క్రైస్తవుల ప్రాయశ్చిత్తార్థబలిగా యేసుగూర్చి ఎంతో బోధిస్తారు. ఆయన యాజకత్వములో మనము కలిగియున్న ప్రత్యేక కృప ఇది; అయినప్పటికి, యేసు కాపరివలె మన కొరకు పనిజేస్తుఉండగా, రాజుగా ఆయనను ప్రత్యక్షపరచుటలో తప్పిపోవుట, అధికశక్తి గల దేవుని ప్రజలను దొంగిలించుట అవుతుంది. మనము ఎలా సృజింపబడినామో యేసుకు తెలుసు మరియు దేవుడు మనలను ఎందుకు ఎలా సృజించినాడను దానిపై ఆధారపడి ఆయన మనతో పనిచేస్తాడు. మానవుల కొరకు యేసు తెచ్చిన సత్యమిది. క్రైస్తవులు, "మంచి చెడులు ఎరుగు" సామర్థ్యము మరియు బాధ్యత కలిగి యుండుటవలన, దేవుని పరిశుద్ధాత్మ మనలోనివసిం చుటకు మనమనుమతించు కృపను కూడ యేసు మన కిచ్చినాడు.

యోహాను 13:1-5 మరియు 12-17లో సంఘ నాయకత్వపు దైవిక సూత్రము స్థాపించబడినది. యేసు తన శిష్యుల పాదములు కడిగినాడు. మతనాయకులందరికి ఈ లేఖనము బాగా తెలుసు. అయితే, అనేకులు, యాకోబు, యోహానులు చెప్పి నట్లుగా, ఇంకా ఇతర క్రైస్తవులపై ప్రత్యేక ఆసనాలను కోరుకొంటున్నారు. (మార్కు 10:35-40). మన సహజ అవసరతలైన ఘనత, మహిమపై ఆధారపడి ఈ కోరిక ఉన్నదని మనము అర్థము చేసికొనినాము, అయితే, క్రైస్తవులు నిరీక్షణ కలిగి ఎదురు చూచుటకు ఇష్టపడుచున్నారు (యోహాను 5:44). లోకము యేసు ఖండించిన "అగ్ర పీఠముల" మనస్సును ఎన్నుకొనినది; అయితే, తలిదండ్రులు సాధారణముగా "తువాలు పళ్ళెము" నాయకత్వ మనస్సును ఉపయోగిస్తారు. వారు తమ సొంత కాళ్లు కడుగుకొనుటకు సామర్థ్యము కలిగియున్నప్పటికి కూడ వారు కోరితే మనము మన పిల్లల పాదములు కడుగుటకు సంతోషిస్తాము.

దురదృష్టవశాత్తు, ప్రపంచమంతట మత ప్రజలపై అధికారము పొందిన ప్రజలు, యేసు బోధలకు లేక ఆయన చేసిచూపిన దానికి తమ్మును తాము లోబరచుకొనుట లేదు మానవ జ్ఞానము చొప్పున, రోమాలోని పోపు దగ్గర నుండి స్థానికముగా పుల్‌పిట్ దగ్గర నిలుచుబోధకుని వరకు, యేసు స్పష్టముగా ఖండించిన "అగ్రపీఠము" స్థాయిలను అభివృద్ధిపరచుకొనియున్నారు. రెండింటిలో, తన ప్రజలు జయించుటకు దేవుడు ఎల్లప్పుడు పనిచేసిన నాయకత్వములోని సమస్య ఇది. సంఘములో నేటి నాయకత్వ సమస్య ఆశ్చర్యపరచదు; ఎందుకంటె, భక్తిగలిగిన నాయకత్వము యొక్క "కాపరి మనస్సు"పై యేసు తన సంభాషణను తెలిపిన తరువాత, యూదులు "వాడు దయ్యము పట్టినవాడు; వెఱ్ఱివాడు; వాని మాట ఎందుకు వినుచున్నారనిరి" యోహాను 10:19. "క్రైస్తవ మతమని" పిలువబడే దానిలోని నాయకులు, యూదుల సలహా తీసికొన్నట్లు కనిపిస్తుంది.

మత్తయి, మార్కు, లూకా సువార్తలు ఈ పాఠము యొక్క రెండవ భాగపు అంశములై ఉంటాయి. గత పాఠము యొక్క అంశములకు ఈ గ్రంథకర్తలు ఎలా సంబంధించి ఉన్నారో అర్థము చేసికొనుట గురియైయున్నది.